


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 30 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 132 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## శ్రీశైలానికి భారీగా వరదనీరు

మూడు గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల



## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో

# అవినీతి..!

**విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు**
**కమిషన్ రద్దు చేయాలని కెసిఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు**
**విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు**
**అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు**



**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లోచెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని,

## ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల

# ప్రకటనలు

**సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం**
**సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా ముఖ్యమంత్రి సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్క దారి పట్టిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తామని అన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారని ధ్వజమెత్తారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ




**నేటినుంచి లక్షన్నర రుణాల జమ**
**ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ**
**సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ**

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో

## 31న గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

# ప్రమాణం

త్రిపుర రాజవంశానికి చెందిన వ్యక్తి వర్మ



## హైదరాబాద్‌లో శాంతిభద్రతలు

# దారుణం

**పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది**
**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్**



## డిజిటల్ కరెన్సీ పైలట్

# టెస్టింగ్

**డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుంది**
**ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్**



## ముగిసిన లాల్‌దర్వాజ

# బోనాలు

రెండ్రోజుల పాటు వైభవంగా వేడుకలు



# ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు



# విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి..!

ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు.

400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో

ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ఎ÷-లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

## ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల

# ప్రకటనలు

సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని ఆక్షేపించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారని అన్నారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని అన్నారు. ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని ఏకిపారేశారు. పోతిరెడ్డిపాడుపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాఝుశేఖర్‌రెడ్డి హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తమపై ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడుపై జీఓ రాకముందే తాము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని స్పష్టం చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అనే విమర్శించారు. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము రాజీనామా చేశామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని ఆక్షేపించారు. రేవంత్ లాంటి వారు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయని చెప్పారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శలు చేశారు. ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి , మల్లు భట్టి విక్రమార్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఎర్ఎస్ ను ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారని అన్నారు. ఇప్పుడేం చేస్తున్నారని అన్నీ ద్వంద్వ ప్రమాణాలేనని ఆరోపించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీనైనా ఒప్పించారా అని నిలదీశారు. రుణ మాఫీపై రేవంత్ ది గోబెల్స్ ప్రచారం చేశారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని రూ.25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ

నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

న్యూఢిల్లీ,జూలై 2: ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

## హైదరాబాద్‌లో శాంతిభద్రతలు

# దారుణం

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని

అన్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఇదే విషయంపై అసెంబ్లీలో హరీష్ రావు, నేను మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రులు చెబుతున్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు అయ్యాయి. ఇంటి ముందు నిల్చున్న వారిని కొట్టడం కాదు. నేరస్తులను, దొంగలపై ప్రతాపం చూపించండి. నేరస్థులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ పోలీసుల పని కానీ, వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద, అది కూడా ఇంటి ముందు నిల్చున్న వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ, పగటి పూట పడుకుంటున్నారా. అందుకే నగరంలో పగటిపూట హత్యలు జరుగుతున్నాయని' అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది. నగరంలో ఎటు చూసినా నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ పై ఆరోపణలు చేయగా, అంతా ఓకే అని చెబుతున్నారు. మంత్రి అలాంటిదేమీ లేదని చెప్పిన మరుసటి రోజే నగరంలో మూడు హత్యలు జరిగాయంటే ఏమని అర్థం చేసుకోవాలి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం సమస్య వస్తే, బయటకు వస్తే పోలీసులు కొడుతున్నారు. కొట్టారని బయటకు రాకుండా ఇంట్లోనే కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు అయితే అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తారు, వారిపై సైతం వివరాలు

కనుక్కోకుండా లాఠీ ఛార్జ్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపణలు చేశారు.

## శ్రీశైలానికి భారీగా వరదనీరు

శ్రీశైలం,జూలై 29: భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులు ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదలైంది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కడాన్ని వీక్షించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.

## డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్

ముంబై,జూలై29: ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వినియోగదారులకు రిటైల్ చెల్లింపుల అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిందని ఆర్‌బిఐ పేర్కొంది. ఇది లావాదేవీలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా చేసిందని వెల్లడించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పైలట్ టెస్టింగ్‌తో డిజిటల్ కరెన్సీ రంగంలో ముందంజలో ఉంది. ఈ నేపథ్యంలో 2026 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో భారత్ డిజిటల్ ఎకానమీ 20 శాతానికి చేరుతుందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం తెలిపారు. ప్రస్తుతం ఇది జీడీపీలో 10 శాతంగా ఉందన్నారు. 2023-24కి సంబంధించిన రిపోర్ట్ ఆన్ మనీ అండ్ ఫైనాన్స్ పరిచయంలో, ఆర్థిక రంగంలో డిజిటలైజేషన్ తదుపరి తరం బ్యాంకింగ్‌కు మార్గం సుగమం చేస్తుందని గవర్నర్ ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ విప్లవంలో భారత్ ముందంజలో ఉందని నివేదిక తెలిపింది. డిజిటల్ చెల్లింపులను వేగవంతం చేయడం ద్వారా దేశం ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బయోమెట్రిక్ గుర్తింపు, యూన్గి÷డ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, మొబైల్ కనెక్టివిటీ, డిజిటల్ లాకర్స్, డేటా షేరింగ్ రంగాల్లో దీని ప్రాముఖ్యత పెరిగిందని రిపోర్ట్ చెప్పింది. 2023లో భారతదేశంలో ఇంటర్నెట్ వ్యాప్తి 55 శాతంగా ఉంది. అయితే ఇటీవలి మూడేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 199 మిలియన్లు పెరిగింది. భారతదేశంలో ఒక గిగాబైట్ (ఉః) డేటా ధర ప్రపంచంలోనే అతి తక్కువగా సగటున జీబీకి రూ.13.32గా ఉందని తెలిపింది.దీంతోపాటు ఓపెన్ క్రెడిట్ ఎనేబుల్‌మెంట్ నెట్‌వర్క్, డిజిటల్ కామర్స్ కోసం ఓపెన్ నెట్‌వర్క్ సౌకర్యవంత మైన రుణాల కోసం పబ్లిక్ టెక్నాలజీ ఎ÷-లాట్‌ఫారమ్ వంటి కార్యక్రమాలతో డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్ బలోపేతం అవుతోంది రిపోర్ట్ తెలిపింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీలు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ÷నాన్షియల్ కంపెనీలతో (ఔఃఈఅ) లోన్ సర్వీస్ ప్రొవైడర్లుగా సహకరిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. ఆ క్రమంలో డిజిటల్ రుణాలను సులభతరం చేయడానికి ప్లాట్‌ఫారమ్‌లను కూడా నిర్వహిస్తున్నారని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అందుబాటు ధరల్లో ఆర్థిక సేవలను పొందేందుకు టెక్నాలజీ మరింత మెరుగు పడుతుందని గవర్నర్ అన్నారు. ఈ ఆవిష్కరణలన్నీ ÷నాన్షియల్ మార్కెట్లను మరింత సమర్థవంతంగా, సమీకృతం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఖీఃఎ తన 90 ఏళ్ల ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడానికి ఐదు ఎపిసోడ్‌ల వెబ్ సిరీస్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఈ వెబ్ సిరీస్ దాదాపు మూడు గంటల పాటు ఉంటుంది. ఒక్కో ఎపిసోడ్ 25-30 నిమిషాలు ఉండనుంది. 1935లో ఏర్పాటైన ఆర్‌బీఐ ఈ ఏడాది ఏప్రిల్‌లో 90 ఏళ్లు పూర్తి చేసుకుంది. వీటిని జాతీయ టీవీ ఛానెల్‌లు ప్రసారం చేసే అవకాశముంది.




## ముగిసిన లాల్‌దర్వాజ

# బోనాలు

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
రెండ్రోజుల పాటు జరిగిన లాల్‌దర్వాజ బోనాలు ఎంతో వైభవంగా ముగిశాయి. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగింది. బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేసారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు. మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## 31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ

# ప్రమాణం

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ అవుతున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన

గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 - 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. ఈాజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 - 2014 వరకూ మినహాయించి) గెలుపొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా.. అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగానూ వ్యవహరించారు. మొత్తం 11 సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈయన పదవీ కాలాన్ని పొడిగించగా.. ఈ ఏడాది జూన్ 30తో పదవీకాలం పూర్తైంది. తాజాగా, ఆయన్ను పుదుచ్చేరి గవర్నర్‌గా నియమించింది.

# రోడ్డు ఇట్లా మరి నడిచేదేట్ల...

-బురదమయంగా మారిన రోడ్డుతో అవస్థలు పడుతున్న విద్యార్థులు...
-నాటు వేసి నిరసన తెలిపిన విద్యార్థులు...
-మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి...
-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్...




**మహబూబాబాద్ /గార్ల /జులై 29/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ పోస్టుమెట్రిక్ వసతి గృహాలను సందర్శించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులతో




కలిసి బురదమయంగా ఉన్న రోడ్డు మీద నాటు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. బురద నీటిలో నడుస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ మాట్లాడుతు, జిల్లా కేంద్రంలో 11వ వార్డులో ఉన్న ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలకు వెళ్లే రోడ్డు మొత్తం బురదమయంగా మారిందని అన్నారు. ఉదయం విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లే ముందు చాలా ఇబ్బంది పడుతూ వెళ్ళసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కొన్ని సందర్భలలో విద్యార్థులు జారీ బురదలో పడిన సంఘటనకులు కుడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా వసతి గృహాలకు ఆనుకోని ఉన్న మట్టి కాలువ మొత్తం పై నుంచి వచ్చే వరదతో మొత్తం పేరుకోపోవడం తో విపరీతంగా దోమలు రావడంతో విష జ్వరాలతో విద్యార్థులు ఇంటికి వెళ్తున్నారని అన్నారు. స్థానిక మున్సిపల్ అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయాలనీ కోరారు. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించి రోడ్డు నిర్మాణం కి నిధులు మంజూరు చెయ్యాలని విద్యార్థుల తరుపున కోరారు. పెండింగులో ఉన్న వసతి గృహాల బిల్లులను విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్,చేలువురి వికాస్, చరణ్, విశాల్, కిరణ్ వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ కి కాంగ్రెస్ పార్టీ ఘన స్వాగతం

**పెద్దపల్లి టౌన్ జూలై 29 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి మొట్టమొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా సోమవారం పెద్దపల్లి కమాన్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగ చైర్మన్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ ఎన్నో పదవులను పార్టీలో అలంకరించానని అలాగే నిత్యం ప్రజా సేవలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు నాకు ఈ పదవి ఇప్పించిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే పెద్దపెల్లి జిల్లా ఎమ్మెల్యే లు చింతకుంట విజయరమణరావు ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు పదవి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నా వంతు కృషి చేస్తానని వారన్నారు అలాగే ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ రావు పుష్ప కల శ్రీమాన్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కొండి సతీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ ఎన్ఎస్యు ఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ కాంగ్రెస్



నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ నల్లగొండకుమార్ గౌడ్ నదీమ్ కోదాడి భాస్కర్ తూముల శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా పురస్కార గ్రహీత డాక్టర్ సినారే 93వ జయంతి వేడుకలు...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య ప్రధాన కార్యాలయం వేములవాడ నందు డాక్టర్ సి నారాయణరెడ్డి 93వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా కళాకారులు అందరు కలిసి డా సీ నా రే చిత్రపటానికి పుష్పాంజలితో ఘన నివాళులు అర్పించానైనది కళాకారులు డా సి నా రే రాసిన సినీ గీతాలను పాటలను ఆలపించ నైనది మిఠాయిలను కళాకారులకు అందజేయునైనది అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యేల్ల పోశెట్టి మాట్లాతు హనుమాజీపేట ముద్దుబిడ్డ పురస్కార గ్రహీత పద్మభూషణ్ డా సి నారాయణరెడ్డి 93వ జయంతి వేడుకలను కార్యక్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది డా సి నా రే జయంతి మరియు వర్ధంతి వేడుకల కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున నిర్వహించలని కోరుచున్నాము అలాగే డా సి నా రే పేరుతో అవార్డులను ప్రతి సంవత్సరం ఇవ్వాలని కోరుతూ సినారే కళామందిరాన్ని పునర్నిర్మాణం చేయుటకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషి చేసి కళామందిరాన్ని పునర్నిర్మాణం చేసి అందులో డాక్టర్ సి నారాయణ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు కొరకు కృషి చేయాలని కోరుతున్నాము ఈ ప్రాంత కళాకారులకు వేదిక లేక కళా ప్రదర్శనలు నిర్వహించుకోవడం కోసం చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నాయి ఈ కార్యక్రమంలో సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావన పల్లి శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సేవా సంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, గౌరవ అధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, సోమినేని బాలు, గంగా శ్రీకాంత్, బుర్రి శంకరయ్య, గుమ్మడి రాజేశం గౌడ్, మిద్దె వినీత్, వెదురు రవి, అన్నారపు హరీష్, మామిండ్ల సత్తయ్య, ఎర్ర రవిరాజ్, చిలుముల రమేష్ చారి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ జానపద గాయకులు తెల్లం మురళి, మధు, జేఏసీ చైర్మన్ బొజ్జ కనకయ్య, కళాకారులు నేరెళ్ల తిరుమల గౌడ్, జె ఎస్ సి ఇంచార్జి కళాకారులు గాయకులు పూడూరు సంజీవ్, తాళ్ల పెల్లి నాగరాజు, మొగులోజు లక్ష్మీరాజం, ఆడెపు చందు, వెదిరే రవి, పాకాల రాజు, తౌట్ సాయికుమార్, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన సమతా సైనికులు

**జ్యోతి నగర్, జూలై 29: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఇటీవల రామగుండం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ను సోమవారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ ఎస్టీపీసీ కమిటీ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సన్మానించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ సమతా సైనిక్ దళ్ సంస్థను డాక్టర్ అంబేద్కర్ స్థాపించారని, వారి ఆశయాల సాధన కోసం, భారత రాజ్యాంగ రక్షణ కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ను స్థాపించి పేదలకు విద్య, వైద్యం మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండంలో కొంతమంది యువత మద్యం-మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని కోరారు. రామగుండంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధరవేని మధు, దోడ్డే శ్రీనివాస్ వర్మ, జుమ్మిడి అశోక్, శాంతి కుమార్, చందనగిరి కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా తపాలా సేవలు...

**ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో తపాలా శాఖ ద్వారా అమలవుతున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలి...**
**ప్రజలు తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి...**
**కాళీ మహేశ్వరీ పోస్టల్ సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి...**



**మహబూబాబాద్ /గార్ల /జులై 29/అక్షరం న్యూస్...**

మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం తో తపాలా శాఖ ద్వారా అమలవుతున్న అన్ని రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి కాళీ మహేశ్వరీ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో ప్రజలకు తపాలా సేవల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం తపాలా పర్యవేక్షణ అధికారి కాళీ మహేశ్వరీ మాట్లాడుతూ,తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు పథకాలు, సేవింగ్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ ఫండ్, కిసాన్ వికాస పత్రం, సుకన్య సమృద్ధి యోజన, పిపిఎఫ్ అకౌంట్, లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా పాలసి ద్వారా ప్రజలకు అతి తక్కువ మొత్తంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. తపాలా సేవలను ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ బి. నాగరాజు, ఎంఓ జి. మల్లికార్జున రావు, తపాలా సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -29 అక్షరం న్యూస్**

రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు , ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఎన్నారై తోట రాంకుమార్ పై అభిమానం...!

**కవిత్వాన్ని బహుమతిగా అందజేసిన దివ్యాంగుడు ఓదెల నరేష్.**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):**

ప్రముఖ ఎన్నారై తోట రామ్ కుమార్ పై నిరుపేద ఓదెల నరేష్ కవిత్వం రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తోట రామ్ కుమార్ ను సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను రచించిన కవిత్వంను తోట రాంకుమార్ కు బహుమతిగా అందజేశాడు
వేములవాడ రాజరాజేశ్వర స్వామి కృపతో తోట రాం కుమార్ ఫ్యామిలీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు.
ఆయన వెంట వెంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి...!



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):**

వేములవాడ పట్టణ పరిధిలోని ఇస్లాం నగర్ లో సోమవారం జరిగిన సయ్యద్ అలి వివాహా వేడుకకు బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. వారి వెంట నాంపల్లి బీఆరస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్, ఇస్లాం నగర్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ గోరెమియా షేక్ అలి, సయ్యద్ హైదర్, సయ్యద్ మిట్టు నాంపల్లి ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా జరిగిన ట్రినిటీ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ట్రినీటి డిగ్రీ కళాశాల 2006-2009 సంవత్సరానికి సంబదించిన పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.16 సంవత్సరాల తరవాత కలిసిన విద్యార్థులంతా పాత జ్ఞాపకాలని గుర్తుచేసుకున్నారు,అదేవిదంగా తమకు విద్యబుద్దులు నేర్పిన గురువులను కార్యక్రమానికి సాధారంగా ఆహ్వానించి, గురువులను విద్యార్థులందరూ కలిసి శాలవాలతో మరియు మెమంటోలతో ఘనంగా సన్మానించారు.తరువాత పూర్వ విద్యారులంతా ఆటపాటలతో సరదాగా గడిపారు..ఎన్ టి పి స సమీపంలోని మాత0గి కాలనీలోని సెలెబ్రేటీ బంకెట్ హాల్ లో ఆదివారం ఎన్టిపిసి ట్రినిటీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఇ0చార్జి ప్రిన్సిపాల్ వె0కట్ రెడ్డి సార్, సురేష్ సార్,శ్రీనివాస్ సార్, బాస్కర్ సార్ తాజొద్దిన్ బాబా సార్ మరియు పూర్వ విద్యార్థులు గట్టు శ్రీనివాస్,పులుగ0 స్వప్న, అరుణ, చిలుక రామ్మూర్తి, శ్వేత, ఎనగ0దుల శ్రీకా0త్, కుమార్, వె0కటేష్, పరమేశ్వర్,రాజేష,లక్ష్మణ్,తిరుపతి,విజయలక్ష్మి,గౌరి,లావణ్య,కోమళ,సరళ,లావణ్య,స్వామి,స్రవంతి, నాగరాజులు పాల్గొన్నారు

## స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో ముళ్ళపొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టిన బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లింగాపూర్ నుండి రామగుండంకి గల ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి వాహనదారులకి ఇబ్బందికరంగా మారాయిగ్రామ ప్రజల ఇబ్బందిని గుర్తించిన బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముల్లపొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారుఆధివారం తన స్వంత ఖర్చులతో జేసిబి తెప్పించి దగ్గరుండి ముల్లపొదలని తొలగించి వేశారు.గ్రామ ప్రజల సౌకర్యార్థం ముల్లపొదల తోలగింపు కార్యక్రమం చేపట్టినందుకుగాను గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేసారు...

# మోడీ చెప్పే ..వికసిత భారత్ సాధ్యమా !



వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్‌కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్‌లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్‌లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్‌లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్‌అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు.

అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# బీఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

## మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం

## స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విసయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్‌తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరోమాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడుపోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పుడు స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో చేరికలు వెనక్కి పోయాయని కూడా అంటున్నారు.

# గన్నవరం నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కోరిన ఎంపి కేశినేని

న్యూ ఢిల్లీ : గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభించాల్సిందిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్రమంత్రిని కోరారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడితో కేశినేని చిన్ని భేటీ అయ్యారు. పార్లమెంటులో రామ్మోహన్ నాయుడిని కలిసిన చిన్ని వినతిపత్రం అందజేశారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుండి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని ఎంపీ కేశినేని శివనాథ్.. రామ్మోహన్ నాయుడిని అభ్యర్థించారు.

ఇండిగో సంస్థ సర్వే చేసిన ఈ మార్గాల్లో విమాన సర్వీసులు తక్షణం ప్రారంభించేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఆయన అభ్యర్థనపై రామ్మోహన్ నాయుడు సైతం సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కింజరపు రామ్మోహన్ నాయుడుకి లిఖిత పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టడం రాష్ట్రానికి కలిసొచ్చే అంశం. రాష్ట్రంలో విమానయాన రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఇప్పటికే రామ్మోహన్ నాయుడు తెలిపారు. మరోవైపు విజయవాడ ఎంపీగా విజయం సాధించిన తర్వాత కేశినేని చిన్ని సైతం తన జిల్లా కోసం శ్రమిస్తున్నారు. జిల్లాను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని తపిస్తున్నారు. ఈక్రమంలోనే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభింపజేసేందుకు కృషి చేస్తున్నారు.కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలుమార్లు హస్తినకు వెళ్లిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి బాగానే నిధులు రాబట్టగలిగారు. ఈ క్రమంలోనే పార్టీకి కేంద్ర మంత్రి పదవులను కూడా తీసుకొచ్చారు. కేంద్రం సపోర్టుతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే గన్నవరం ఎయిర్‌పోర్టు దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభిస్తే బాగుంటుందని యోచిస్తున్నారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుంచి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని రామ్మోహన్ నాయుడిని కేశినేని చిన్ని కోరారు. ఇది కానీ జరిగితే గన్నవరం ఎయిర్‌పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.




# ఆగస్ట్ 2న పదోన్నతి ఉపాధ్యాయులతో సిఎం భేటీ

## ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 2న సమావేశం కానున్నారు. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న సమావేశం ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, ఆయాశాఖల కార్యదర్శులు శ్రీధర్, బుర్ర వెంకటేశం, హరిచందన, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్దసంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో సీఎం నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు 2న సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు రైన్ ప్రూఫ్ టెంట్స్ వేయించాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావాల్సిన మంచినీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

# కమర్షియల్ ట్యాక్స్ స్కామ్

## అసెంబ్లీలో చర్చించనున్న ప్రభుత్వం




**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్‌కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్‌లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేస్సు ÷ల్ అయ్యింది. న్పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్‌లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ది పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్‌లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120ః ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

# నగర అభివృద్ధికి నిధులు సరిపోవు: వివేకా



**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ సరిపోదని కుత్బుల్లాపూర్ భారాస ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. గతంలో చాలా కాలనీలను వరద ముంపు నుంచి కాపాడగలిగామన్నారు. ప్రస్తుతం 17 ప్రాంతాల్లో డేంజర్ జోన్‌లో ఉన్నాయన్న ఆయన.. కొత్త ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అయిపోందని, ఇకనైనా పనులపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నాళాలు ఉప్పొంగి నీరు ఇళ్లలోని చొచ్చుకొచ్చే ప్రమాదముందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి మద్యం టెండర్లలో 15శాతం రిజర్వేషన్లు కల్పించారన్న ఆయన.. వారికి న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను 15 శాతం నుంచి 30శాతానికి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మాదిగలకు కేటినేట్‌లో చోటు కల్పించండి

## సిఎం రేవంత్‌ను కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,జూలై29(అక్షరం న్యూస్):**
మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీకాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని కోరుతున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్‌ను రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రూ.3,500 కోట్లతో 145 కి.మీ పొడవుతో ఏర్పాటు చేయనున్న ఈ రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు



ఖమ్మం/ తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ నేత జక్కంపూడి కృష్ణమూర్తికి ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు నివాళులు అర్పించారు. సోమవారం బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి తన సంతాప సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టర్ మారిన సమయంలో ఈపీఎఫ్ కు పూర్తి వివరాలు ఇవ్వండి

**...... ఈపీఎఫ్ కమిషనర్ తానయ్య**







జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి స రామగుండం

ఉద్యోగి అభివృద్ధి కేంద్రంలో సోమవారం ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ కి చెందిన కాంట్రాక్ట్ కార్మికులకు ఈపీఎఫ్ సక్రమంగా అమలు జరగడం కోసం కాంట్రాక్టర్లు మారిన సమయంలో ఈపీఎఫ్ కార్యాలయానికి కార్మికులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కరీంనగర్ రీజియన్ ఈపీఎఫ్ కమిషనర్ తానయ్య అన్నారు, సోమవారం స్థానిక ఈ డి సి ఆడిటోరియంలో ఎన్ టి పి సి ఉద్యోగులకు కార్మికులకు ఈపీఎఫ్ అమలు , నిధి ఆప్ కే నికత్ కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ టి పి సి ప్రాజెక్టులో కాంట్రాక్టర్ల టెండర్ కాల పరిమితి ముగిసిన తర్వాత వచ్చే కొత్త కాంట్రాక్టర్ కూడా ఈపీ ఎఫ్ కు పూర్తి వివరాలు అందించకపోవడం వల్ల కార్మికుల సంబంధించిన పిఎఫ్ నిధి అమలులో ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు, కార్మికులకు సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ఈ నామినేషన్ అన్నారు కార్మికులు తమ పూర్తి వివరాలను ఆన్లైన్ సేవల ద్వారా వినియోగించుకోవచ్చని అంతేకాక హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని అన్నారు వీటి ద్వారా కార్మికుల భార్య పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు

### ... పర్మనెంట్ ఉద్యోగుల హైయ్యర్ పెన్షన్ కోసం ఏర్పాట్లు

.... ఎన్టిపిసి లో పదవి విరమణ పొందిన ఉద్యోగుల హయ్యర్ పెన్షన్ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గా అమలు జరుగుతున్న జాప్యాన్ని పదవి విరమణ సంఘం ఉద్యోగుల ఇన్చార్జి అధ్యక్షుడు సురేందర్, కొమ్ము గోపాలు ఈపీఎఫ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు, ఎన్టిపిసి కి చెందిన పదవి విరమణ ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలు కోసం అనేకమంది దరఖాస్తు చేసుకున్నారని పదవి విరమణ ఉద్యోగుల కు సంబంధించిన సర్టిఫికేషన్ అందడంలో జరుగుతున్న జాప్యం వల్ల సకాలంలో చేపట్టలేకపోయామని అన్నారు , హయ్యర్ పెన్షన్ కోసం కొంతమంది ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారి రమణ ఈఎస్ఐ అధికారి కిరణ్ కుమార్ హెచ్ ఆర్ ఏ జి ఎం బిజయ కుమార్ సిక్ దర్, వెంకటేశ్వర్లు, ఎన్టిపిసి రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం ఇన్చార్జ్ అధ్యక్షుడు టి సురేందర్, ఎస్ ముత్యాలు, సిహెచ్ శ్రీపతిరావు, కొమ్ము గోపాల్ దుర్గం నరసయ్య తో పాటు ఎన్టిపిసికి చెందిన పలువురు కాంట్రాక్టర్లు కార్మికులు పాల్గొన్నారు

# ఏ డి ఏం బిల్డింగ్ వద్ద ఎన్ టి పి సి ఉద్యోగి ఆత్మహత్యాయత్నం





జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి ఉద్యోగి కె శ్రీపతిరావు సోమవారం మధ్యాహ్నం ఎన్ టి పి సి రామగుండం ఏడీఎం బిల్డింగ్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించి సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. తనకు సర్వీస్ ఇంకా నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని ఈ సమయంలో ఒక కార్మిక నాయకుడు ఒత్తిడి వల్ల యజమాన్యం కేరళకు బదిలీ చేసిందని అనారోగ్య సమస్యలతో ఉన్న తనను ఇలా బదిలీ చేయడం అన్యాయమని, సంబంధిత నాయకుని అరెస్టు చేయాలని ఒక లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు తాను గతంలో కార్మిక నాయకుడు బాబర్ సలీం పాషా పై సిబిఐకి ఫిర్యాదు చేసానని అందుకోసం కక్ష కట్టి తనను మళ్ళీ ట్రాన్స్ఫర్ చేశారని ఆయన పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని ఆయన రామగుండం ఎమ్మెల్యే, యాజమాన్యం, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్కు కాపీలు జత చేశారు. ఈ సంఘటన ఎన్టిపిసి ఉద్యోగుల్లో చర్చనీయాంశమైంది.

# జక్కంపూడికి నివాళులర్పించిన ప్రముఖులు..





పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, తానా ఫౌండేషన్ మాజీ ప్రెసిడెంట్ కోమటి జయరాం..

ఖమ్మం/తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

గత రెండు రోజుల క్రితం మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తికి పలువురు ప్రముఖులు సోమవారం నివాళులు అర్పించారు. మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, తానా ఫౌండేషన్ మాజీ ప్రెసిడెంట్ కోమటి జయరాం, ప్రముఖ న్యాయవాది కాటమనేని రమేష్, జక్కంపూడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జక్కంపూడి కుమారులు రాము, కిషోర్, సోదరుడు చంద్రశేఖర రావు లతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు కూడా హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు సామినేని రామ అప్పారావు, సామినేని రమేష్, దీవెల బాబు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# పదో తరగతి సర్టిఫికెట్ మెమో మాయం..

ఖమ్మం/వైరా జనవరి 18 ( అక్షరం న్యూస్ ):

వైరా మండలంలోని తాటిపూడి గ్రామానికి

చెందిన ధీకొండ కవిత తండ్రి రంగారావు పదో తరగతి సర్టిఫికెట్లు (మెమో) మాయమయ్యాయి. తమ గ్రామం నుండి వైరాకు బస్సులో ప్రయాణించడం జరిగిందని, బస్ దిగి సర్టిఫికెట్లు చూడగా ఎక్కడో మాయం అయ్యాయని విలేకరులకు బాధిత మహిళ తెలిపారు. తన హాల్ టికెట్ నెంబర్ 0669740 ఉందని వెల్లడించారు. ఎవరికైనా దొరికితే సెల్.. 9030367699 సంప్రదించాలని ఆమె కోరారు.

# వైరాలో పడక వేసిన పారిశుద్ధ్యం

- **కమీషనర్, చైర్మన్ కు నెల నెల వేతనం**
- **పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల అయిన వేతనాలు ఇవ్వరు**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



ఖమ్మం/ వైరా జూలై 29 (అక్షరంన్యూస్)

వైరా:- వైరా మున్సిపాలిటీ లో పారిశుద్ధ్యం పడక వేసి ప్రధాన రహదారులు పై మురుగు నీరు ప్రవహించిన అధికారులు స్పందించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగిన సుందరయ్య నగర్ శాఖ సభ్యులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల అయిన వేతనాలు రాక ఉత్సాహం గా పనిచేయడం లేదు, పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే ఏడు, ఎనిమిది వేల రూపాయలు కూడా నెలనెలా ఇవ్వకపోతే కార్మికులు కుటుంబాల జీవన పరిస్థితి దాయనీయం అన్నారు. మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్మికులు ఎందరు ఆ పని లో ఉండే సంఖ్య ఎంత కూడా స్పష్టత లేదని అన్నారు. వైరా లో ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల ఎదురు గా ఖమ్మం రాజమండ్రి జాతీయ రహదారి పై మురుగు నీరు ప్రవహించిన అధికారులు స్పందించడం లేదని అన్నారు. అదే రహదారిపై రాష్ట్ర మంత్రులు ప్రయాణం చేస్తున్నారు అని అన్నారు.ఖాళీ స్థలాల్లో చెట్లు తొలిగించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్త అడ్డుపడి వర్షం నీరు ఇండ్లలో కి వస్తుంది అని అన్నారు, పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన చేతి గ్లౌసులు, బూట్లు, డ్రస్,ఇతర మేటిరల్ అందించి పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి పారిశుద్ధ్యం పై కమీషనర్ చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు,మల్లెంపాటి ప్రసాద్, రుద్రాక్షల నరిసింహాచారి, వడ్లమూడి మధు, కంసాని మల్లికంబా,వేదగిరి కళావతి,మాదినేని రజినీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 30 వ వార్షికోత్సవాల్లో జండా ఆవిష్కరణ...



మెదక్, బ్యూరో, హత్నూర,జులై,29( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హత్నూర నవాబ్ పేట్

గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 వ వార్షికోత్సవాల్లో ఘనంగా జండా ఆవిష్కరణ నిర్వహించారు సంగారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ ఉంటుందని ఈ వేడుకలు మూడు శతాబ్దాలుగా మాదిగ సమాజ హక్కుల పోరాటం కోసం అంకితభావంతో ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గంధ గల వీరయ్య మహేష్ ఎంఎస్పీ ప్రధాన కార్యదర్శి రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండని శ్రీకాంత్ చిలప్ చెడు మండల్ కన్వీనర్ దుర్గా దాసు మొగులయ్య ఎల్లయ్య గంగయ్య అంజయ్య రాజు నర్సింలు రామకృష్ణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎస్సీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కోనా కార్పస్ మొక్కలను తొలగిస్తాం..

**తల్లాడ పంచాయతీ ఈవో కృష్ణారావు..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)**



తల్లాడ పట్టణంతోపాటు పల్లె పకృతి వనంలో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగిస్తామని తల్లాడ పంచాయతీ ఈవో కృష్ణారావు పేర్కొన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ చెట్ల వల్ల ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందునా వాటిని తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇటీవల కాలంలో అనేక పట్టణాల్లో ఈ చెట్లను తొలగిస్తున్నారని, ఇక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చెట్లను కట్ చేస్తామని వెల్లడించారు.ఆ చెట్ల స్థానంలో ఆక్సిజన్ అందించే మొక్కలను వేస్తామని తెలిపారు. అందులో భాగంగా గానుగా, వేప, పూలు, పండ్ల మొక్కలను వేస్తామని తెలిపారు. తల్లాడ పల్లె ప్రకృతి వనంలో, నర్సరీలో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగించి ఆక్సిజన్ అందించే మొక్కలను వేస్తామన్నారు. అదేవిధంగా తల్లాడ పట్టణంలోని డివైడర్ చుట్టూ కూడా మంచి మొక్కలను వేస్తామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య మెరుగు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్త చెదారం తొలగించడంతో పాటు దోమల నిర్మూలనకు బ్లీచింగ్ తదితర మందులను పిచికారి చేస్తామని అన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ దోమలు విజృంభిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండు ప్రాంతం..



- **స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డు లేక నిత్యం జరుగుతున్న ప్రమాదాలు..**
- **పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు..**

ఖమ్మం /తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండ్ ప్రాంతం మారింది. బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండు ప్రాంగణంలో నుండి బస్సులతోపాటు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వస్తుండటంతో ప్రధాన రహదారి మీద కూడా అతివేగంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా బస్టాండ్ లోపలికి వెళ్ళేటప్పుడు సూచిక బోర్డు కూడా లేవు. ఈ నేపథ్యంలో గతంలో ఆ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం ఆదివారం రోజున ద్విచక్ర వాహనాన్ని అకస్మాత్తుగా బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో అతనికి తృటిలో ప్రాణాప్రాయం తప్పింది. ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్ లో

ఆర్టీసీ అధికారులు సూచిక బోర్డులు పెట్టకుండా వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలంటే ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.





# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి....!



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):

ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన బోనాల జాతర మహోత్సవాలలో సోమవారం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించున్నారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహంకాళీ ఆలయ కమిటీ ఛైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. బోనాల ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తరుపున సహాయసహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 29 : మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన గుడిపాటి నరసయ్య వృద్ధాప్యంతో సోమవారం ఉదయం మరణించడం జరిగింది. నరసయ్య మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు,మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు వెల్ది గ్రామానికి చేరుకొని నరసయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడు నరసయ్య భార్య సైతం ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. పరామర్శించిన వారిలో వెల్ది గ్రామ మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్ లు ఉన్నారు.

## సినారె 93వ జయంతిన... కవితా భారతి...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):

సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినము పురస్కరించుకొని సోమవారంరోజు డాక్టర్ నర్సన్ అధ్యక్షులుగా జరిగిన కవి సమ్మేళనంములో వివిధ గ్రామాల కవులు,రచయితలు పాల్గొని సినారే జయంతి ఉత్సవాలలో తమ కవితను,ప్రసంగమును వినిపించడం జరిగింది..కవులను, రచయితలను కవి సమ్మేళనం అనంతరము శాలువాకప్పి సన్మానించడము జరిగింది. కవిసమ్మేళనము లో పాల్గొన్న కవులు,రచయితలు...కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,జెనవిజ్ఞాన వేదిక రామరాజు,వీరగోని అంజనేయులు,దశ రథము,బూర దేవానందము,గుండెల్లి వంశీకృష్ణ,రాజేందర్,ఆడెపు నారాయణ,రాజిరెడ్డి పాల్గొన్నారని కవితా భారతి ప్రధాన కార్యదర్శి మారుపాక కృష్ణ తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలి :

- బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలి...
- సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎస్పీ రోహిత్ రాజు ...





భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై29/అక్షరం న్యూస్

టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ రోహిత్ రాజు సోమవారం సందర్శించి పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, టూటౌన్ సీఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా డీజేలు నడిపించవద్దు...!

- అత్యవసరమైతే ముందస్తు అనుమతి తప్పనిసరి.
- నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.
- డీజే నిర్వాహకులకు వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరిక.




రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):

రానున్న గణేష్ ఉత్సవాలతో పాటు ఇతర పండగల సందర్భంగా విచ్చలవిడిగా డీజేలు పెట్టి, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని డీజే నిర్వాహకులను వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదేశాల మేరకు సోమవారం పట్టణానికి చెందిన డీజే నిర్వాహకులతో పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబ్దకాలుష్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, విపరీతంగా ధ్వనులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలనే ప్రభుత్వ సూచనలతో వేములవాడ పట్టణ పరిధిలో డీజే బాక్సుల వాడకంపై నిషేధం విధించడం జరుగుతుందని అన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో డీజేలు తప్పనిసరిగా వాడాల్సిన పరిస్థితి ఉంటే అలాంటి వారు పోలీసు శాఖ వారి ముందస్తు అనుమతులు తీసుకొని, తక్కువ శబ్దం కలిగించే విధంగా బాక్స్ లు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. పోలీస్ శాఖ వారి ఆదేశాలను కాదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వాడితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ వీరప్రసాద్ హెచ్చరించారు.

## అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం... ఎమ్మెల్యే లక్ష్యం



మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 29 అక్షరం న్యూస్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం ఎమ్మెల్యే లక్ష్యమని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ అన్నారు. పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ లను కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ సుమారు 240 వరకు ఉన్న ఈ డబుల్ బెడ్ రూములకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, కట్టిన డబుల్ బెడ్ రూమ్ లకు కిటికీలు, తలుపులు, మంచినీరు అందించేందుకు వాటర్ ట్యాంకు సీసీ రోడ్లు ఇవి అన్ని చేయవలసి ఉంది అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లలో ఉన్న అసౌకర్యాలను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూముల్లో సౌకర్యాలు కల్పించి నిరుపేదలకు ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఈ అసౌకర్యాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ లలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు రూపకల్పన చేయడం జరుగుతుంది అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి , పోట్యాల మొండయ్య, బంగారి రమేష్, గోలి సుధాకర్ కొంతం మధుకర్, రానవేన క్రాంతి కుమార్, తాండ్ర సురేష్, గోవర్ధన్, ప్రభాకర్, కాసర్ల మల్లన్న, ఎనగంటి నవీన్, అల్లంల రవితేజ, ఎల్లేష్, ప్రభాకర్, పాల్గొన్నారు

## వ్యాపార, వాణిజ్య సంస్థల్లో ప్రజా భద్రత చర్యలు తప్పనిసరి...!



**తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ లో భాగంగా 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే సంస్థల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి.**

**వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 29 (అక్షరం న్యూస్):

తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్-2013 ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధిలో 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార, వాణిజ్య సంస్థల్లో(కమర్షియల్ భవనాలు,షాపింగ్ మాల్స్,ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్,మొదలగు...) సంస్థల్లో వద్ద సీసీ కెమెరాలు తప్పని సారిగా అమర్చుకోవాలన్నారు. సీసీ కెమెరాల యొక్క డేటా 30 రోజుల వరకు భద్రపరిచే విధంగా పరికరాలు అమర్చుకోవాలని, భద్రపరిచిన డేటాను నేరా

## ఐదుగురికి 10 సంవత్సరాల కారాగార జైలు శిక్ష విధించిన కోర్టు




ఓదెల/పెద్దపల్లి జులై 29(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన వీర్ల రవీందర్ అనే వ్యక్తికి కరీంనగర్ మున్సిపల్ పరిధిలో గల అలుగునూర్ గ్రామానికి చెందిన కుమారస్వామి పెద్ద కూతురు ఆయన లావణ్య కొలనూరు గ్రామానికి చెందిన వీర్ల రవీందర్ కు 2013 సంవత్సరంలో కట్న కానుకలు లాంఛనంగా ఇచ్చి వివాహం జరిపించారు వివాహం జరిగిన కొన్ని రోజులకే ఇంకా అదనపు కట్నం కోసం నిత్యం వేధిస్తున్నాడని తన కన్న తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో వెంటనే తల్లిదండ్రులు కొలనూరు గ్రామానికి 28 .09 14 రోజున వచ్చి లావణ్యను తీసుకువెళ్లే క్రమంలో ఇంటిలోకి వెళ్లి బట్టలు సర్దుతున్న లావణ్య పై కిరోసిన్ పోసి నిప్పంటించి లావణ్య మృతికి కారకులైన కుటుంబ సభ్యుల ఐదుగురుపై పది సంవత్సరాల కఠిన గారాగార శిక్ష 6వేల రూపాయలు జరిమానా విధించిన కోర్టు శిక్ష పడడానికి ముఖ్య పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి జ్యోతి సాక్షాలను ప్రవేశపెట్టి తన వాదన వినిపించి నేరాన్ని రుజువు చేయడంతో కీలకపాత్ర పోషించారు ఈ నే పద్యంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపీఎస్ ఎసిపి కృష్ణ యాదవ్ పెద్దపల్లి పర్యవేక్షణలో సాక్షను కోర్టులో ప్రవేశపెట్టడానికి సహకరించిన సిఐ జి సుబ్బారెడ్డి సుల్తానాబాద్ పోత్కపల్లి ఎస్ఐ జి అశోక్ రెడ్డి కోర్టు కానిస్టేబుల్ పీ శ్రీనివాస్ పొత్కపల్లిలను రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐజి ప్రాసిక్యూషన్. బృందానికి అభినందనలు తెలియజేశారు ఎన్ని రోజులైనా చట్టం తన పని తాను చేసుకోబోతుందని నేరం చేసిన ప్రతి వ్యక్తి చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు

## సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలి :





-ఎస్పీ రోహిత్ రాజు...

భద్రాద్రిజిల్లా/జూలై29/అక్షరం న్యూస్ :

గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను సోమవారం ఎస్పీ రోహిత్ రాజు అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మొత్తం 05 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో ముగ్గురు భాధితులు తమ భూమిని వేరే వ్యక్తులు ఆక్రమించారని తమకు న్యాయం చేయాలని కోరారు. ఒక మహిళ తన భర్త బాగా త్రాగి వచ్చి ఇంట్లో అందరిపై దాడి చేస్తున్నాడని, పోలీసు స్టేషన్లో కేసు పెట్టినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తికి ఎక్కువ మొత్తంలో బంగారాన్ని తక్కువ రేటుకి ఇస్తానని మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకుని నకిలీ బంగారం ఇచ్చి చీటింగ్ చేసాడని ఫిర్యాదు చేశారు. ఈ ఐదుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలి...




- జాబ్ క్యాలండర్ ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి...
- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి...
- జులై 31చలో అసెంబ్లీని జయప్రదం చేయండి...
- పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్...

మహబూబాబాద్ /గార్ల /జులై 29/అక్షరం న్యూస్...

పి డి ఎస్ యు , పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 31న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకొందని,తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి 30 శాతం నిధులను కేటాయించాలని , పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గార్ల పట్టణ కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలని , తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రజా సంఘాల నాయకులు మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, సంతోష్, ప్రణయ్, అఖిల్, రాజేష్, జైపాల్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు...!





రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై – 29 (అక్షరం న్యూస్):

అశాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు సోమవారం మహంకాళీ అమ్మవారికి పుష్పాభిషేకం చేసి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి సమర్పించి జాతర మహోత్సవాలను ఘనంగా ముగింపజేశారు. బోనాల జాతరలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఛైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఉత్సవాలలో భాగంగా విజయవాడకు చెందిన ప్రభ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వైవిధ్యమైన వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గొర్రె పొట్టేళ్ళు,తొట్టెండ్లు,పలహార బండ్లు,పోతరాజుల విన్యాసాలు,నృత్యాలతో డప్పు వాయిద్యాల మధ్య ఉజ్జయిని మహంకాళీ అమ్మవారు పట్టణ పురవిధుల గుండా ఊరేగింపుతో వెళ్లి భక్తులకు దర్శనమిచ్చారు. మూడు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహించిన అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలలో ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,బిజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏనుగు మనోహర్ రెడ్డి లతో పాటు స్థానిక కౌన్సిలర్లు,నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి బోనాల ఉత్సవాలను తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



చొప్పదండి /కరీంనగర్,జులై 29 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల రవీందర్ గౌడ్ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా నూతనంగా నియామకం అయిన సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు పాకాల మల్లేశం గౌడ్, సంఘ డైరెక్టర్లు వడ్లకొండ కొమురయ్య గౌడ్,నారాయణ గౌడ్,కందుల మురళి గౌడ్, వీరేశం గౌడ్,వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల మోహన్ గౌడ్ ,పెరుమాండ్ల శేఖర్ గౌడ్, యూత్ సభ్యులు పాకాల మహేష్ గౌడ్, రవి గౌడ్,పల్లె మహేష్ గౌడ్ ,పి..మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం




-ఆర్థిక సహాయం చేసిన పదవ తరగతి మిత్రులు

-జూనియర్స్, ఇతర మిత్రులు

చొప్పదండి/ కరీంనగర్,జులై 29 (అక్షరం న్యూస్ )

20 రోజుల కింద చొప్పదండి కి చెందిన బుర్ర రాజు బ్రెయిన్ ట్యూమర్ జబ్బుతో మరణిచగా సోమవారం రోజు వారి కుటుంబన్ని ప్రతిభ విద్యానికేతన్ మిత్రులు పరామర్శించి ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ తరుపున అతని పదవ తరగతి మిత్రులు 1,04,000 రూపాయలు ,తోటి జూనియర్స్,ఉపాధ్యాయులు, ఇతరమిత్రులు కలిసి 28,300 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో అతని కూతుర్లు ఇద్దరి పేరు మీద ఒక్కరికీ 66,166 రూపాయలు ఫిక్స్ చేసినారు. దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పెరు పేరున ధన్యవాదాలను పదవ తరగతి మిత్రులు తెలిపారు.

## 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై కోల్ బెల్టు ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలి



జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా ఆక్షరం న్యూస్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల గూర్చి చట్టబద్ధ హక్కులు అమలు గూర్చి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న ఎమ్మెల్యేలను కోరారు. సింగరేణి సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేస్తున్నారు వీరికి కోల్ ఇండియా వేతనాలు కానీ చట్టబద్ధ హక్కులు కానీ వీరికి నేటికీ అమలు కావటం లేదు ఇట్టి అంశాలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కార్మికులను మోసం చేయడమే కాక సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని నిండు శాసనసభలో బాధ్యతగల ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడినప్పుడు నోరు విప్పని కోల్బెల్టు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాని ఫలితంగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులకు కలిసినప్పుడు హామీలు ఇచ్చారు ఇట్టి విషయాలపై నేటికీ రెండు దపాల సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ కోల్బెల్ట్ ఎమ్మెల్యేలకు మంత్రులకు ఈ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వినతిపత్రంగా ఇచ్చి మాట్లాడడం జరిగింది అయినా నేటికీ వీరి సమస్యను పరిష్కారానికి మార్గం చేయలేదు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో నాలుగు తపాలా సమీక్ష సమావేశం చేసినప్పటికీ ఈ కార్మికుల యొక్క వేతనాల చట్టబద్ధ హక్కుల అమలుకై చర్చించిన పాపాన పోలేదు కాబట్టి ఎమ్మెల్యేలు మంత్రులు ఇప్పటికైనా ఈ శాసనసభ వేదికగా ఈ కార్మికుల సమస్యలను మాట్లాడి పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను మంత్రులను కోరడం జరుగుతున్నది అలా జరగకపోతే భవిష్యత్తులో సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులను ఐక్యం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబెట్టావాల్సి ఉంటుందని మరో మారు పత్రిక ముఖంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అని అన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు పాపయ్య కు ఘన నివాళిఅర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్.. గుమ్మా రోశయ్య





ఖమ్మం/ వైరా జూలై 29 (అక్షరంన్యూస్)

విశ్రాంత ఉపాధ్యాయులుకీ. శే. పగడాల పాపయ్య దశదిన కార్యక్రమం సందర్భంగా సంతాప సభను రెబ్బవరం గ్రామంలో వారి కుమారులు పగడాల భాస్కర్ నాయుడు నిర్వహించారు. సంతాప సభ లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్,వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, బోళ్ళ రంగారావు, రాయల పుల్లయ్య, గుప్తా నరసింహారావు వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తూము రంగమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు





ఖమ్మం/తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన పిఏసీఎస్ అధ్యక్షులు

తూము వీరభద్రయ్య మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు మాతృమూర్తి రంగమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, సోమవారం నూతనకల్ గ్రామంలో రంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి తన సంతాప సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి...

- **డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి...**
- **శాంతిభద్రత పరిరక్షణ ధ్యేయంగా ప్రతీ ఒక్కరు పని చేయాలి...**
- **సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి...**
- **ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో,పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి...**
- **సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ...**






మహబూబాబాద్ /గార్ల /జులై 29/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా పరిధి పోలీస్ అధికారులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ యు కె కేసులు, గ్రేవ్ యు కె లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ యు కె కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోస్కో కేసుల పరిష్కారం, గుడుంబా,ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసులు ,ఎన్హెచ్ ఆర్ సి,ఎస్ హెచ్ ఆర్ సి మరియు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, డీసీలు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారి ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని అన్నారు. వాహనాలు ఇన్స్పెక్షన్ నిర్వహించారు .భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గ ం జా ం ు ు , డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## పదో తరగతి సర్టిఫికెట్ మెమో మాయం..



ఖమ్మం/వైరా జనవరి 18 ( అక్షరం న్యూస్ ):

వైరా మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన ధీకొండ కవిత తండ్రి రంగారావు పదో తరగతి సర్టిఫికెట్లు (మెమో) మాయమయ్యాయి. తమ గ్రామం నుండి వైరాకు బస్సులో ప్రయాణించడం జరిగిందని, బస్ దిగి సర్టిఫికెట్లు చూడగా ఎక్కడో మాయం అయ్యాయని విలేకరులకు బాధిత మహిళ తెలిపారు. తన హాల్ టికెట్ నెంబర్ 0669740 ఉందని వెల్లడించారు. ఎవరికైనా దొరికితే సెల్.. 9030367699 సంప్రదించాలని ఆమె కోరారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి ..





ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య

ఖమ్మం/ తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, మహిళా స్వయం సహాయక సంఘాల, రైతు సహకార సంఘాల, దారిద్ర్య రేఖకు దిగువ నున్న కుటుంబాల కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో స్టడీ కోసం షెడ్యూల్ రూపొందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారులు5 గురు చొప్పున 5 బృందాలుగా చేసి, గ్రామాలను ఎంపిక చేసి, అధ్యయన ప్రయోజనం కోసం బృందాలను గ్రామాలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల క్షేత్ర అధ్యయనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు అధికారులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో

జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎంసీఆర్హెచ్ఆర్డీ జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 29/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరా బాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఆయన వీడియో విడుదల చేశారు నియోజకవర్గ ప్రజలు నాయకుల ఆశీ స్సులతో తన ఆరోగ్యం మెరుగుపడుతుందని త్వరలోనే ఆసుపత్రి నుండి డిశ్చార్జి అ వుతానని ఎవరు ఆందోళన చెందవద్దని పే ర్కొన్నారు

## నర్సాపూర్ లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి...




మెదక్, బ్యూరో, నర్సాపూర్, జూలై, 29( అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ లో పలు బోనాలు ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రవీందర్ రెడ్డి సుహాసిని రెడ్డి కరుణాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి లు శ్రీనివాస్ గుప్తా శేష సాయి రెడ్డి మాజీ ఎంపీపీ లు లలిత నాయక్ మాజీ సర్పంచులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్











విద్యాలయ ఆవరణ,లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్...

ఖమ్మం/ తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ రఘునాధపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాధపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

## ఆలోచన మంచిదే... ఆచరణ లోపించింది






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / జులై 29 / అక్షరం న్యూస్ దమ్మపేట పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థలు అతి దుర్భరంగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం కంటే ముందే కురిసిన అకార వర్షాలకు దమ్మపేట పంచాయతీ పాలకులు అతి ఉత్సాహంతో పల్లపు వైపు నీరు వెళ్లే విధంగా గోతులు తవ్వించినారు, ఆ గోతులలో పైప్ లైన్లు అమర్చే విధంగా ఆలోచన చేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి పైపు ముక్క కూడా వేయలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తీయించిన గోతులు అలాగే ఉండటంతో బురద నీళ్లు నిండి అతి ప్రమాదకరమైన దోమలు సంచరించడంతో స్థానిక ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి నిధులు లేవని తెలిసినా ఇటువంటికార్యక్రమాలు ఎందుకు చేపట్టాలని,కనీసం దోమలు నిలువ ఉండే గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదని, ఇప్పటికే స్థానిక ప్రజలు అనేక విష జ్వరాలు బారినపడి చింతిస్తున్నారని, పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలికి వెళ్లే రోడ్లో గోతులు తవ్వడంతో వాహనదారుల పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మానిందని, ఇప్పటికైనా పంచాయతీ పాలకులు, ప్రజా ప్రతినిధులుస్పందించి, పంచాయతీ పరిస్థితులు రాబోవు కాలానికి అతి ప్రమాదకంగా మారకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ కు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా స్వాగతం



జ్యోతి నగర్ జులై 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గాపదవీ బాధ్యతలు స్వీకరించిన అయిత ప్రకాష్ రెడ్డి గారు మొదటిసారిగా రామగుండం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుంచి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వరకు వెహికల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ప్రకాష్ రెడ్డి పూలమాలు సమర్పించారు. అనంతరం స్థానిక గోదావరిఖని బస్టాండ్ వద్ద గల దివంగత నేత మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.ఈ మీడియా సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులవడం చాలా సంతోషకరమని,చాలా సంవత్సరాల క్రితం నుండి కాంగ్రెస్ పార్టీకీ విధేయుడుగా పని చేయడమే కాక, దుద్దిల్ల కుటుంబానికి అతి సన్నిహితుడుగా ఉన్నారు.కష్ట సమయంలో పార్టీకి వెన్నంటూ ఉంటే ఖచ్చితంగా అధిష్టానం గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారనడానికి నిదర్శనమే ఈరోజు అయిత ప్రకాష్ రెడ్డి గారికి చైర్మన్ పదవి లభించడం,రానున్న రోజుల్లో అయిత ప్రకాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్యం, వాణిజ్య లాజిస్టిక్స్ సృష్టి మరియు వాణిజ్య ప్రమోషన్ల మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో సమర్థవంతంగా పనిచేస్తారని అన్నారు. అనంతరం అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,రానున్న రోజుల్లో మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావుగార్ల సహకారంతో రాష్ట్రంలోని వివిధ వ్యాపారాల వాణిజ్య అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతాల రాజేష్, ఎండి అసిఫ్ పాషా, మారెల్లి రాజిరెడ్డి, జువ్వాడి వెంకన్న, మహమ్మద్ రహీం, కొలను వెంకటరెడ్డి, అబ్దుల్లా కిషన్ రెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, రామగుండం, ఎన్టిపిసి, గోదావరిఖని పట్టణ అధ్యక్షులతో పాటు,ఎస్సీ, బీసీ, మహిళా, మైనార్టీ, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## క్షణికావేశంలో భార్యను చంపి.. భర్త ఆత్మహత్య



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 29 (అక్షరం న్యూస్): క్షణికావేశంలో భార్యను చంపి ఆపై భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కేంద్రం శాంతినగర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్ కు చెందిన దూస రాజేశం భార్య లక్ష్మి దంపతులు జీవనం సాగిస్తున్నారు. గత కొంత కాలం నుండి భర్త రాజేశంకు రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ పై జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. గత ఆరు నెలల నుండి రాజేశం కు పని లేక ఆర్థికంగా నష్టపోయి ఇంటి వద్దనే ఉన్నాడని తెలిపారు. గత రాత్రి భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో భర్త రాజేశం క్షణికావేశంలో ఇనుప రాడుతో బలంగా భార్య లక్ష్మిని(50) కొట్టి చంపి ఆపై భర్త రాజేశం(54) ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండ్లపల్లి లో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి...



మెదక్, బ్యూరో, నర్సాపూర్, జులై, 29( అక్షర న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట్ మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి సుహాసిని రెడ్డి కరుణాకర్ రెడ్డి శేష సాయి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు పాపయ్య సేవలు మరువలేనివి..




ఖమ్మం/ వైరా జూలై 29 (అక్షరంన్యూస్)

విశ్రాంత ఉపాధ్యాయులుకీ.శే. పగడాల పాపయ్య దశదిన కార్యక్రమం సందర్భంగా సంతాప సభను రెబ్బవరం గ్రామంలో వారి కుమారులు పగడాల భాస్కర్ నాయుడు నిర్వహించారు. సంతాప సభ పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు అధ్యక్షతన పలువురు వక్తలు మాట్లాడుతూ పాపయ్య గంభీరమైన వ్యక్తి గా కనిపించేవారని కానీ మనసు చాలా చిన్నపిల్లాడిలా అందరితో కలివిడిగా కలుపుగోలుగా ఉండేవారని తెలియజేశారు. విద్యారంగానికి ఒక ఉపాధ్యాయుడిగా పాపయ్య చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, వైరా మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్త్వాల సత్యనారాయణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, ప్రముఖ జర్నలిస్టు సంగమేశ్వర రావు, కొవ్వూరు నాగేశ్వరరావు, పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఆర్ రంగారావు, పి ఆర్ టి యు మాజీ అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ పక్షాన జిల్లా కౌన్సిలర్

చల్లా కృష్ణారావు, విశ్రాంత ఉపాధ్యాయులు పొందూరు రామారావు, మందయ్య, చల్లా శ్రీనివాసరావు, ఆవుల నరసయ్య, కట్ట నరసింహారావు టి ఎన్ యు ఎస్ జిల్లా అధ్యక్షులు గూడపాటి సూర్య ప్రకాశరావు, పిఆర్టియు బాధ్యులు కే.వి.కృష్ణారావు, లంక సురేష్, టి పి టి ఎఫ్ నాయకులు నాగిరెడ్డి ఎస్టీఎఫ్ నాయకులు ఉపేందర్, , ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ , పవన్ కుమార్, పిట్టల కృష్ణ , బురాన్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా ఇరుకుల్ల అశ్విన్ చంద్ర నియామకం



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 29 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ సెల్ కమిటీ చైర్మన్ గా ఇరుకుల్ల అశ్విన్ చంద్ర ను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ గా ఇరుకుల్ల అశ్విన్ చంద్రకు ఆందజేశారు. వైస్ ఛైర్మన్స్ గా కొండాపురం వెంకట్ రెడ్డి, వంగాల పర్శరాములు ను కన్వీనర్ గా భాను ప్రకాష్, వేణుగోపాల్ జాయింట్ కన్వీనర్లు గా శేఖర్, శ్రీనివాస్, వివేక్ లను, స్పోక్ పర్సన్స్ గా భగవాన్, కరుణాకర్ లను నియమించారు. ఈ సందర్భంగా ఇరుకుల్ల అశ్విన్ చంద్ర మాట్లాడుతూ మా నియమానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇన్ఫినిక్స్ కు ఎస్బిఐటీ విద్యార్థుల ఎంపిక



ఖమ్మం/తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

విద్యార్థులు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఏస్బిఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన ఇన్ఫినిక్స్ కు తమ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థినులు మనీషా యాదవ్, రమ్య శ్రీ ఎంపికవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందని వారు ఈ సందర్భం గా తెలిపారు.హైదరాబాద్ లో నిర్వహించిన ఈ నియామక పరీక్షలలో వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, నాలుగు దశలలో నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా"జి.ధాత్రి తెలిపారు. ఇన్ఫినెక్స్ సంస్థ లో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా 4.5లక్షలు అందుతుందని వారు తెలిపారు.బహుళ జాతి సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవడం వల్ల తమపై మరింత భాధ్యత పెరిగిందని వారు తెలిపారు.అటానమస్ మరియు న్యాక్ %ూ%ం పొందడం వల్ల తమ కళాశాలకు మరిన్ని దిగ్గజ కంపెనీలు ప్రాంగణ నియామకాలు చెప్పటే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా' జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ తో పాటుగా కోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉండడం వల్లనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలలో ఎంపిక అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా హేయమైన చర్య...



**అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం..**

**అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్**

**మానవ అక్రమ రవాణాపై గోడ పత్రిక ఆవిష్కరణ..**

ఖమ్మం/ తల్లాడ జూలై 29 (అక్షరంన్యూస్)

మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 29/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎ మ్మెల్యే జజాల సురేందర్ అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధపడుతున్న ఆయన హైదరా బాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఆయన వీడియో విడుదల చే శారు నియోజకవర్గ ప్రజలు నాయకుల ఆశీ స్సులతో తన ఆరోగ్యం మెరుగుపడుతుం దని త్వరలోనే ఆసుపత్రి నుండి డిశ్చార్జి అ వుతానని ఎవరు ఆందోళన చెందవద్దని పే ర్కొన్నారు

## సంచార పశు వైద్య అంబులెన్స్ ఎక్కడ గత 20 రోజులుగా పశువులకు అందని వైద్య సేవలు అనేక వ్యాధులతో మృతి చెందుతున్న పశువులు






ఓదెల/ పెద్దపల్లి ఎంపి 29(అక్షరం న్యూస్) సంచార పశు వైద్య అంబులెన్స్ సర్వీసు నిలిచిపోవడంతో మండల కేంద్రంలో అనేక గ్రామాల్లో పశువులు విపరీతమైనటు వంటి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతు న్నాయి తీరా అంబులెన్స్ ఫోన్ చేస్తే వస్తది అని చెప్పి మరీ కొంతసేపటికి అంబులెన్స్ రావడం లేదు అంబులెన్స్ రిపేర్ లో ఉంది అని సమాధానం ఇవ్వడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి చివరికి కొన్ని పశు వులు అయితే అర్థాంతరంగా తమ ప్రాణాలనే వదిలిపెడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని గ్రామాలలో అయితే బదిలీపై వెళ్లిన పశు వైద్య అధికారులు పూర్తిగా వైద్య సేవలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులకు ఎదురవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమను పెంపొందించడం కోసం మేకలు గొర్రెలు ఆవులు బర్లకు ఇంటి దగ్గరికి వచ్చి చికిత్స అందించడం కోసం ఎన్నో కోట్లు పెట్టి సంచార వైద్య అంబులెన్సులు జీవీకే సంస్థ ద్వారా అంబులెన్స్ టెండర్ ప్రాజెక్టు కింద వైద్య సేవలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గత 20 రోజుల నుండి ఆంబులెన్స్ రిపేరు రావడంతో వైద్య సేవలు ఎక్కడికక్కడ నిల్చుకోవడం పలు రైతులను కలవరపెడుతుంది ఒక ఫోన్ ద్వారా పది నిమిషాలలో తమ ఇంటి దగ్గరికి వచ్చి వైద్య సేవలు అందిస్తున్న అంబులెన్స్ రాకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు అనేక వ్యాధులతో పశు వులు మృతి చెందుతున్న ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారు ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో సంచార పశు వైద్యం కోసం ఎన్నో కోట్లు ఖర్చుపెట్టిన లాభం లేకుండా పోయిందని తప్పకుండా పై అధికారులు దీనిపై చర్యలు తీసుకొని గ్రామాలలో పశువులకు వైద్యం అందించే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు దీనిపై

**అక్షరం ప్రతినిధి..**

పశు వైద్యాధికారిని వివరణ అడగగా అంబులెన్స్ రిపేరు ఉండడంవల్ల సరియైనటువంటి వైద్యం అందించలేకపోతున్నామని సంస్థ వారు అంబులెన్స్ రిపేరు చేపిస్తే తప్పకుండా పశువులకు సకాలంలో వైద్యం అందిస్తామని తెలియజేశారు

## బిఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

- **మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం**
- **స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్**

హైదరాబాద్,జూలై29అక్షరంన్యూస్)

కాంగ్రెస్లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విసయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పిని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతజరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరోమాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు.

# విజయభాస్కర్ దర్శకత్వంలో ఉషా పరిణయం




హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఉషా పరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో శ్రీకమల్, తన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్యతారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దర్శకుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 'సాయి ద రియల్‌హీరో.. సాయి దుర్గ తేజ్ హీరోగానే కాకుండా సమాజం గురించి కూడా ఆలోచిస్తాడు. పద్నాలుగేళ్ల తరువాత సాయిను చూస్తున్నాను. సాయిని 14 ఏళ్ల క్రితం పవన్‌కల్యాణ్ గారి నిర్మాణ సారథ్యంలో నేనే హీరోగా ఇంట్రడ్యూస్ చేయాలి కానీ కుదరలేదు. ఆ రోజు ఎంత వినయంగా, సంస్కారంతో ఉన్నాడో.. ఈ రోజు అలాగే ఉన్నాడు, చిరంజీవి గారి దగ్గర ఉన్న ప్రేమ సాయిలో కనిపించింది. మా టీమ్‌ను ఎంకరైజ్ చేయడానికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. నాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మా ఫ్యామిలీ సపోర్ట్‌తో ఈ సినిమా నిర్మించాను. ఈ చిత్రానికి ధ్రువన్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. సతీష్ ఫోటోగ్రఫీ ఈసినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. తన్వీ చాలా కంఫర్టబుల్ హీరోయిన్. కాశ్మీర్‌లో ఎంత ఇబ్బందైనా అంత చలిలో కూడా ఎంతో సహకరించింది. సినిమాలో టెక్నిషియన్స్, ఆర్టిస్ట్ కూడా ఎంతో ఓన్ చేసుకుని ఈ సినిమా చేశారు' అన్నారు. హీరో శ్రీకమల్ మాట్లాడుతూ 'అందరి పూర్తి సహకారంతో ఓ మంచి సినిమాను అందిస్తున్నాం. అనుకున్న టైమ్ కంటే ముందే షూటింగ్‌ను పూర్తిచేశాం. సాయి దుర్గ తేజ్‌కు నేను అభిమానిని. ఆయన రావడం ఎంతో మధురానుభూతి. ఈ సినిమాను అందరూ థియేటర్‌లో చూసి మమ్ములను ఎంకరైజ్ చేయాలని కోరుకుంటున్నాను. నాన్న గారి పేరు నిలబెట్టడానికి ప్రయత్నిస్తాను. తాన్వీ ఆకాంక్ష.. చాలా మంచిగా పెంచారు. చాలా కంఫర్టబుల్ నో ప్రాబ్లమ్ గర్ల్. ఆమెతో మళ్లీ మళ్లీ పనిచేయాలని కోరుకుంటున్నాను. మా చెల్లి, బావ ఈ సినిమా నిర్మాణంలో ఎంతో సహకరించారు. అందరికి సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు.


# మిస్టర్ బచ్చన్ టీజర్‌పై ..పెదవి విరుపులు

హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కాంబినేషన్ లో వస్తున్న 'మిస్టర్ బచ్చన్' టీజర్ విడుదలైంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని నిర్మిస్తోంది. టీజర్ ఫంక్షన్ కి రవితేజ వస్తాడు అనుకున్నారు, కానీ అతను రాలేదు. మామూలుగానే దర్శకుడు హరీష్ శంకర్ తన మాటలతో, సామాజిక మాధ్యమాల్లో వివాదాలతో ఉంటూ వస్తూ ఉంటాడు. అందుకేనేమో టీజర్ కన్నా, అతను మీడియా వాళ్ళతో మాట్లాడిన మాటలే ఎక్కువ వైరల్ అయినట్టుగా కనపడుతోంది.అందుకే 'మిస్టర్ బచ్చన్' టీజర్ కూడా అంత గొప్పగా లేకపోవటంతో, టీజర్ ని ఎవరూ పట్టించుకోలేదు. హరీష్ శంకర్ వ్యాఖ్యలు, వివాదాల మాటలే ఎక్కువగా అందరినీ ఆకర్షించాయని అనుకుంటున్నారు. ఈ 'మిస్టర్ బచ్చన్' సినిమా ఇంతకు ముందు అజయ్ దేవగన్ నటించిన 'ది రైడ్' సినిమాకి అనువాదంగా చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఎక్కువగా ప్యాకేజీలో హరీష్ శంకర్ తీశాడని పరిశ్రమలో వినిపిస్తున్న మాట. అందుకనే ఈ సినిమాపై అంతగా ఆశలు పెట్టుకొనవసరం లేదు అని కూడా అంటున్నారు. టీజర్ ఫంక్షన్ కి రవితేజ రాకపోవటంతో రకరకాలుగా మాట్లాడు కుంటున్నారు. రవి తేజకి ఈ సినిమా ఫలితం ముందే తెలుసు, అందుకే రాలేదు అని, లేదు అతనికి ప్రొడక్షన్ హౌస్ కి మధ్య ఇంకా కొన్ని విషయాలు తేలలేదు అందుకని రాలేదు, అని అక్కడికి వచ్చిన వాళ్ళు మాట్లాడుకోవటం కనిపించింది. రవితేజ రాకపోవటంతో వచ్చిన అభిమానులు చాలా నిరాశ పడ్డారు. టీజర్ లో సినిమా గురించి ఇంకా కొంచెం రివీల్ చేస్తే బాగుండేది, హరీష్ శంకర్ టీజర్ లో విషయం చూపించలేకపోయారు అని కూడా అంటున్నారు.





# అభిమాని ఇంటిముందు అమితాబ్ విగ్రహం



**గూగుల్ గుర్తింపుతో వెలుగులోకి**

బాలీవుడ్ విలక్షణ నటుడు అమితాబ్ బచ్చన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న సంగతి తెలిసిందే! కొందరు అభిమానులు ఆయనపై ప్రత్యేక అభిమానం చాటుకుంటారు. కోల్‌కత్తాలోని శ్రీ ధార్ రాయ్ రోడ్ ప్రాంతంలో ఆయనకు గుడి కూడా కట్టారు. ఇప్పుడు మరో అభిమాని ఆయనపై ఉన్న ప్రేమాభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నాడు. న్యూజెర్సీకి చెందిన గోపీసేథ్ దాదాపు రెండేళ్లక్రితం తన నివాసం ఎదుట అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు. రెండేళ్ల తర్వాత ఇది గూగుల్ గుర్తింపు పొందింది. పర్యాటక ప్రాంతంగా గూగుల్ దీనిని గుర్తించింది. ఈ విషయంపై గోపీసేథ్ ఆనందం వ్యక్తంచేశారు. 'మా నివాసం ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారింది. దానికి కారణమైన అమితాబ్ విగ్రహానికి ధన్యవాదాలు. గూగుల్ గుర్తింపు కారణంగా రోజురోజుకీ పర్యటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ విగ్రహాన్ని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఎంతోమంది ఇక్కడికి వస్తున్నారు. అమితాబ్ తమలో ఏవిధంగా స్ఫూర్తి నింపారో తెలియజేస్తూ పలువురు గ్రీటింగ్ కార్డులు వదిలివెళ్తున్నారు. ఇక్కడికి వచ్చిన చాలామంది ఫ్యాన్స్ విగ్రహంతో ఫొటోలు, వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అలా మా ఈ ప్రాంతానికి మరింత ప్రజాదరణ సొంతమైంది' అని గోపీసేథ్ తెలిపారు. ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గోపీ న్యూజెర్సీలోని ఎడిసన్ సిటీలో నివాసం ఉంటున్నాడు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకూ బచ్చన్ అంటే అభిమానం. అందులో భాగంగానే 2022లో తన ఇంటి ముందు అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటుచేశాడు. '1991లో తొలిసారి అమితాబ్‌ను కలిశా. అప్పటి నుంచి ఆయనకు వీరాభిమానిని అయ్యా. నా కుటుంబానికి ఆయన దేవుడితో సమానం. ఆయన నాలో ఎంతో స్ఫూర్తి నింపారు. అందుకే నా ఇంటిముందు ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశా' అని ఓ సందర్భంలో ఆయన తెలిపారు.

# డబుల్ ఇస్మార్ట్ నుంచి మరో పాట విడుదల




హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

ఉస్తాద్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో ,కావ్య థాపర్ కథానాయికగా తెరకెక్కిన మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో వేగం పెంచుతూ రెండు పాటలను విడుదల చేసి సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేసింది. తాజాగా ఇప్పుడు ఈ చిత్రం మూడో సింగిల్ 'క్యా లఫ్డా' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్', సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత' అదిరిపోయే స్పందనను రాబట్టుకోగా ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'క్యా లఫ్డా' ప్రోమోతోనే మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన పాట కూడా వాటిని మించేలా మంచి మెలోడియస్‌గా ఉంది. మణిశర్మ మార్క్ వినిపించింది. అంతేకాదు విజువల్స్ పరంగా పరి తన గురువు ఆర్జీవీని అట్టే దించేసినట్లు ఆ క్లోజప్ షాట్లు చూస్తే ఇట్టే తెలిసి పోతుంది. పాటలో రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ వండర్ ఫుల్‌గా కుదిరింది. ఆగస్ట్ 15న స్వాతంత్య దినోత్సవం రోజున ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ బాధ్యతను నిర్వర్తించారు.

# ఓదెల సినిమా కోసం బోనం ఎత్తిన తమన్నా




హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ అవ్వడానికి సిద్ధం అవుతుంది. అయితే హైదరాబాద్ ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో నటిస్తుండగా.. మహదేవ్‌కు పరమభక్తురాలిగా కనిపించనుంది. ఓదెల సద్గుణ రక్షకురాలిగా ఇందులో కనిపించనుంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుంది సిఐటియు




సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది

హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే దేశ సమైక్యత సార్వభౌమత్వం సమగ్రత ప్రజాస్వామ్య హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు స్థానిక గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ సమీపంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ సంస్థల విధానాల వల్ల చిన్న మధ్యతరగతి పరిశ్రమల యాజమాన్యాలు మరియు వేలాది మంది ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రజల హక్కులను కాలరాస్తున్నారనీ కోట్లాదిమంది శ్రామికులు తమ ఉపాధిని కోల్పోయి దేశంలో కోట్లాది కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా తయారుచేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వారన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, సంఘటిత అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత అంగన్వాడి ఆశ ఐకెపి వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లఆటో కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని వారన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి కార్పొరేట్ విధానాలు మతోన్మాద విధానాల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల ఐక్య పోరాటాలకు సమర్థం కావాలని వారు అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాగలక్ష్మి, శీలం శ్రీను, ఎస్ రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, అనంత ప్రకాష్, వట్టెపు సైదులు, ఎం ముత్యాలు, షేక్ రన్మియా, రామ్మూర్తి, జి సత్య%శీ%, బాలకృష్ణ, కొండ సైదులు, నాగరాజు, ముత్తయ్య, కే శ్రీను రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పరిస్థితి మెరుగుపర్చండి - బిసివై నేత శ్రీనివాసా యాదవ్



ఉహైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

రామచంద్రపురం పట్టణంలోని 16 వ వార్డులో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉందని,అందువల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...డ్రైనేజీ నీరు రోడ్డు పైకి చేరి అపరిశుభ్ర పరిస్థితి నెలకొందని అన్నారు.ఈ మార్గంలో జి. వి %డ%కె. బి. ఎం. స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని అన్నారు. ఈ సమస్య పై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

## ఎల్ఈడి లైట్స్ తయారీ పై ఉచిత శిక్షణ




హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

శావల్యాపురం గ్రామం లోని పాత వెలుగు కార్యాలయ ఆవరణలో నాబార్డ్ వారి సహకారంతో నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బ్స్ మరియు అన్ని వెరైటీ ఎల్ఈడి లైట్స్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సీఈవో యన్. భగవాన్ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాబార్డ్ వరకు గ్రామీణ ప్రాంతాలలో అందరు వ్యవసాయం పై ఆధారపడిజీవిస్తూ ఉంటారని అయితే వారికి సంవత్సరలో 6 నెలలు మాత్రమే పని ఉంటుందని మిగత 6 నెలలు ఖాళీగా ఉంటారని కనుక ఈ 6 నెలలు ఖాళీగా ఉన్న సమయంలో కుల, వర్గ బేధాలు లేకుండా ఇష్టం ఉన్న వారందరికీ వృత్తి పరమైన శిక్షణతో పాటు బ్యాంకు ఋణం ఇప్పించి యూనిట్ ఏర్పాటు చేపించి వారికీ అదనపు ఆదాయాన్ని కలిగించుటమే ఈ శిక్షణ యొక్క ఉద్దేశ్యం అన్నారు.ప్రస్తుతం శవాల్య పురం లోని 30 మంది ఎస్ హెచ్ జి మహిళలను ఈ శిక్షణ కోసం ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. మొత్తం 15 రోజులు శిక్షణ ఇవ్వబడుతుందని, ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు శిక్షణ కొనసాగుతుందని అన్నారు.శిక్షణ అనంతరం 15 రోజులకుగాను 750 రూపాయలు వారి పర్సనల్ బ్యాంకు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయబడుతుందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, బ్యాంకు ద్వారా ఋణం ఇప్పించి యూనిట్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియజేశారు. మార్కెటింగ్ చేయటలో కూడా మహిళలకు సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందని ప్రతి ఒక్కరు సమయానికి ట్రైనింగ్ కు హాజరై ఈ శిక్షణ పూర్తి చేసు కోవాలని కోరారు. వెలుగు సిసి పి. ఖాజా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయం ఉపాధికి ఇదో మంచి ట్రైనింగ్ అని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయానికి ట్రైనింగ్ పూర్తి చెయ్యాలని, మార్కెటింగ్ చేయటలో వెలుగు సంస్థ తరుపున అన్నివిధాలా సహాయ సహకారం అందిస్తామన్నారు.

# జిల్లా ప్రగతికి ప్రజల సహకారం కావాలి



హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాడానికి జిల్లా ప్రజల సహాయ సహకారాలు ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సెల్లార్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సమస్యలతో మన దగ్గరకు వచ్చే దరఖాస్తుదారుల సమస్యను ఓపికతో వినాలని కలెక్టర్ అన్నారు. సమస్యను పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్, ఆర్డీవో కె. హేమలత తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 154 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

లిపార్వతీపురం డివిజన్ పరిధిలో 25 మంది రైతు కుటుంబాలు కలిసి కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (లిమిటెడ్) గా ఏర్పడియున్నామని, మా యొక్క కుటుంబాల జీవనాధారం నిమిత్తం కెజిబివి బాలిక విద్యాలయాలకు పార్వతీపురం డివిజన్ పరిధి లో కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్, గుడ్లు సరఫరా చేయుటకు అనుమతించి, మా యొక్క రైతు సంఘం కుటుంబాలకు జీవనాధారం కల్పించాలని కర్షక మహర్షి వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రెసిడెంట్ బి.వెంకటరమణ అర్జీ అందజేశారు.

లిజియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి పంచాయితీ లో ఉపాధి హామీ పథకం అమలులో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి లో విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని ఆర్.సత్యనారాయణ దరఖాస్తు చేశారు.

లికొమరాడ మండలం కొమరాడ గ్రామంలో అర్%ఉ%బి మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి కాలువలు మరియు వర్తకులు వేసినటువంటి షెడ్లను పరిశీలించి, అక్రమంగా వేసియున్నటువంటి షెడ్లను షాపులను వెంటనే తొలగించి, కాలువలో నీరు వెళ్లినట్లు, కాలువలు పైన ఎటువంటి షెడ్లు గాని షాపులు గాని లేకుండా పూర్తి పరిష్కారం చూపించాలని ఎస్.సింహాచలం కోరారు.

లిసీతానగరం మండలం జోగంపేట పేరెంట్స్ మా యొక్క పిల్లలు కస్తూరాభాగాంధీ హాస్టల్లో జోగంపేటలో చదువుతున్నారని, హాస్టల్లో భోజనం ఏమాత్రం రుచిగా గాని, తినడానికి అనుకూలంగా లేదని, భోజనంలో సుంకు పురుగులు మరియు తెల్లని పురుగులు ఉంటున్నాయని, కావున భోజనం రుచిగా తినడానికి అనుకూలంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, గర్ల్స్ హాస్టల్ ఎదురుగా ఉన్న ఎస్టీ బాయ్స్ హాస్టల్ నుండి ఆడపిల్లలను డిస్టర్బ్ చేస్తున్నారని పేరెంట్స్ వినతి పత్రం సమర్పించారు.

లికురుపాం మండలం పెద్దగొత్తిలి పంచాయతీలో (అనంతపురం, పెద్ద సంతోషపురం, చిన్న సంతోషపురం) మొత్తం మూడు గ్రామాలు కలిపి 280 మంది జనాభా నివసిస్తున్నామని, మా పంచాయతీలో చిన్నపిల్లలు బాలింతలు ఉన్నారని, అనంతపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లేక ఇబ్బంది పడుతున్నామని రోజు కాలినడకతో కొలీశ అంగన్వాడి సెంటర్ కు పొలాలు గట్టుపై నుంచి వెళ్ళవలసి వస్తుందని, మా గ్రామంలో 10వ తరగతి వరకు చదువుకున్న తాడంగి.సునేమి ని అంగన్వాడీ టీచర్ గా నియమించి ఉపాధి కల్పించాలని గ్రామస్తులు కోరారు.

లిపార్వతీపురం మండలం పిన్నింటి రామినాయుడు వలస గ్రామానికి చెందిన టి.అప్పారావు తోటపల్లి బ్యారేజ్ నిర్వాహకులకు ఇచ్చిన ఇంటి స్థలం పైన కరెంట్ వైర్లు ఉన్నాయని, పై అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదని, ఇంటి స్థలం పైనున్న కరెంటు వైర్లను తీసివేయుటకు తగు చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు.

లిపాచిపెంట మండలం డోనిసర్రివలస గ్రామంలో సుమారు 15 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, గ్రామంలో పోడు భూములును ఐదు సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, అటవీ హక్కులు చట్టం ద్వారా మేము సాగు చేసుకుంటున్నా పోడు భూములకు సర్వే జరిపించి పట్టాలు మంజూరు చేయాలని ఎస్. లచ్చయ్య, ఇతరులు దరఖాస్తు అందజేశారు.

లికురుపాం మండలం సాకి గ్రామానికి చెందిన బిడ్డిక. వెంకట్రావు మా తండ్రి గారు మరణించిన కారణంగా మా తండ్రి గారి పేరు మీద ఉన్న జిరాయితి భూమిని నా పేరు మీద ఆన్లైన్ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 760మంది ముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కే జీ ల బియ్యం అందజేసిన మంత్రి నిమ్మల



760మంది ముంపు ప్రాంత బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కే జీ ల బియ్యం అందజేసిన మంత్రి నిమ్మల.

ముంపుకు గురైన రైతులను ఆదుకుంటాం...

హైదరాబాద్, జూలై 29 ( (అక్షరంన్యూస్)

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వద్దిపర్రు ముంపుప్రాంతాల్లో మూడు నుండి నాలుగు అడుగుల లోతు వరదనీటిలో రెండు కిలోమీటర్లు ట్రాక్టరు స్వయానా నడిపి, వరదనీటిలో నడచి బాధితులను పరామర్శించి, 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులను సోమవారం నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు సభలో మంత్రి మాట్లాడుతూ భద్రాచలం, ధవలేశ్వరం వరద ఉధృతి, నీటిమట్టం అంచనాలు ఎప్పటి కప్పుడు తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పరిశీలన చేస్తూ ఆయా జిల్లా కలెక్టర్లకు,జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారని మంత్రి అన్నారు. మూడు రోజుల నుండి మంత్రుల బృంధాలు జిల్లాల వారీగా పర్యటించి బాధితులను పరామర్శించి, ప్రభుత్వ సాయాన్ని అందిస్తున్నామన్నారు. అధికార యంత్రాంగంతో రివ్యూ జరిపి సహాయక చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉదయం ఏడు గంటల నుండి రాత్రి పదకొండు గంటల వరకు వరద ప్రాంతాలతో అధికారులతో కలిసి పర్యటిస్తూ బాధితులకు సాయం అందిస్తూ, తక్షణ సహాయక కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నామన్నారు. వరద తగ్గి యధాస్థితికి వచ్చేంతవరకు ప్రభుత్వ సహాయక కార్యక్రమాలు ఉంటాయని, ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.వరద తగ్గిన తర్వాత నష్టం అంచనాలను వేసి ప్రతి ఎకరాకు సాయం అందిస్తామన్నారు. వద్దిపర్రు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటుందని, ఈ గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని మంత్రి అన్నారు. వద్దిపర్రు గోదావరికి ఆనుకుని ఉన్న గ్రామం కాదని కాని డ్రెన్లు వలన వరదనీరు వస్తుందని ముందుగా గ్రహించి ముందు జాగ్రత్తలు తీసుకున్నామని, ఈరోజు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. పశు వులను కూడా రక్షించాలని ఈ గ్రామానికి 10 టన్నుల పశువుల దాణా మంజూరు చేసామని, ఒక్కొక్క పశువుకు ఇరవై అయిదు కేజీలు చొప్పున దాణా పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ తనఖా పెట్టి రూ 34 వేల కోట్లు అప్పు తీసుకుందని, చివరకు రైతులను కూడా తాకట్టు పెట్టిన ఘనత జగన్ కే దగ్గుతుందన్నారు. చివరకు రైతులకు ధాన్యం రూ 1640 కోట్లు బకాయిలను పెట్టిందని, రైతన్నలు ఇబ్బంది పడకూడదని మొదటి విడతగా రూ 1000 కోట్లు నిధులను విడుదల చేసి, ధాన్యం బకాయిలు చెల్లిస్తున్నామన్నారు.ప్రజాస్వామ్యంలో ఇటువంటి వైఎస్ఆర్సిపి రాజకీయ నాయకులు అవసరమా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకేసారి పెన్షన్లను పెంచి, మూడు నెలలు ఏరియర్స్ తో కలిపి పండుగ వాతావరణంలో జూలై ఒకటవ తేదీన రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. గ్రామంలో డ్రైనేజీలు,రహదారులు, వంతెనలు, చాలా సమస్యలు ప్రజలు దృష్టికి తీసుకు వచ్చారని, అయినా కూడా ఈ గ్రామంపై నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. నిధులు కొరత ఉన్నను దశలవారీగా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి అన్నారు.వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రతి మండల తహసీల్దారు, పోలీసు స్టేషన్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూములు పనిచేస్తున్నా యన్నారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా తెలియజేస్తే తక్షణం అధికారుల బృందం వెనువెంటనే పరిష్కారం చూపుతాయని అయన అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా డ్రైనేజీ ఇన్చార్జి ఇఇ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, మండల వరద సహాయక ప్రత్యేక అధికారి కె.గంగాధర్, తహసీల్దారు బి.మురళీ కృష్ణ, యంపిడివో డి.సుహాసిని, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు అయితం సత్యనారాయణ, యంపిపి సబ్బిత సుమంగళి, గ్రామ సర్పంచి వడ్లపాటి రాజేంద్ర ప్రసాదు, నాయకులు పెనుమత్స రామ భద్రిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి బాబు,ఎంపీటీసీ విప్పర్తి శారద, గ్రామ టిడిపి అధ్యక్షులు శీలం శ్రీనివాసరావు, మేడిశెట్టి బుజ్జి,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పెద్దఎత్తున భాదిత. ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించిన వినుకొండ జెనిత్ టౌన్ సిటీ బాధితులు



హైదరాబాద్, జూలై 29 (అక్షరంన్యూస్)

వినుకొండ మండలం చీకటి గల పాలెం గ్రామం సమీపంలో భ్రమరా టౌన్షిప్ బాధితులకు న్యాయం చేయాలని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు సోమవారం బాధితులు వినతిపత్రం అందజేశారు. భ్రమరా సంక్షేమ సంఘం ఆదివారం సమావేశమై బ్రమరా మేనేజ్మెంట్ కు ఒప్పందంలో భాగంగా తమకు కల్పిస్తామన్న సౌకర్యాలు నాలుగో తారీఖు నాటికి పరిష్కరించలేక పోతే భ్రమరా ఆఫీసును క్లబ్ హౌస్ గా మార్చుకుంటామని ఆదివారం మేనేజ్మెంట్ కు డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ ఇనేపథ్యంలో భ్రమరా బాధితులు సంఘం ఈరోజు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలను ఏ కరువు పెట్టగా స్పందించిన ఎమ్మెల్యే స్థానిక అధికారులకు ఫోన్ చేసి భ్రమరా టౌన్ షిప్ మౌలిక సమస్యలపై ఒక నివేదిక ఇచ్చి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇతర జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు కలిసి భ్రమరా టౌన్ షిప్ వారి మోసాలను అందరికీ తెలియజేసి ఇతర ప్రాంతాలైన మార్కాపురం అద్దంకి తదితర ప్రాంతాల్లో వీరి మోసాలకు బలి కావద్దని అందరికీ తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ రజిని, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు ట్రెజరర్ శ్రీనివాసరావు పారా లక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతి సార వ్యాధిపై అవగాహన సదస్సు



హైదరాబాద్, జూలై 29 (అక్షరంన్యూస్)

ఏనుగు పాలెం గ్రామపంచాయతీ ఎం పి యు పి ఎస్ స్కూల్ నందు అతి సార వ్యాధిపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పీ హెచ్ సి డాక్టర్ రమణ నాయక్ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతుల పరిశుభ్ర పడుకోవాలని, టాయిలెట్ కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడుకోవాలని, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తీసుకోకూడదని, ఆకుకూరలు, కూరగాయలు వాడాలని ఏదైనా అతి సార వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు. అదేవిధంగా మీ స్కూల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసార్ట్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు , ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి చందు, ఏఎన్ఎం దేవిక, అంగన్వాడీ వర్కర్స్ కస్తూరి, యేసు నిత్య, ఆశ వర్కర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. ఎలీషా, మురళీకృష్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడీ చెప్పే ..వికసిత భారత్ సాధ్యమా !

హైదరాబాద్, జూలై 29 (అక్షరంన్యూస్)

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరోన్స్లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలంటే కేంద్రం నుండి ఎక్కువ సాయం అందించాలి

- రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది
- ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధుల కంటే ఎక్కవ కేటాయింపులు అవసరం
- ప్రస్తుతం ఇచ్చిన నిధులు ప్రత్యేక కేటాయింపులేమి కావు.. విభజన చట్టం ప్రకారం కేంద్రం చేయాల్సిన సాయమే
- పార్లమెంట్లో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు

హైదరాబాద్, జూలై 29 (అక్షరంన్యూస్)

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ఎంతో దెబ్బతిన్నదని రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే ఎక్కువ సహకారం అవసరం ఉందని, ప్రస్తుతం టిడిపి ఎన్డీఏలో భాగమే కాబట్టి వచ్చే ఐదు ఏళ్లలో ఎక్కువ నిధులు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. 2014లో రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారని, అప్పటినుంచి రాష్ట్రం కోలుకోలేని పరిస్థితిలో ఉందని, రాష్ట్రం ప్రస్తుతం అప్పుల్లో కూరుకు పోయి ఉందని అన్నారు. విభజన చట్టాన్ని తయారు చేసిన కాంగ్రెస్ ఏపీకి చట్టంలో ఇచ్చిన హామీల గురించి మర్చిపోయి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఏపీని అశాస్త్రీయంగా విభజించారని, ఏపీ విభజన చట్టంలోని హామీల ప్రకారమే నిర్మలా సీతారామన్ అమరావతి, పోలవరానికి కేటాయింపులు జరిపారని అన్నారు.

విభజనచట్టంలోని సెక్షన్ 94లోనే అమరావతి నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని ఉంది. విభజన చట్టంలోని సెక్షన్ 19లో పోలవరం నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు.

పారిశ్రామికాభివృద్ధికి సెక్షన్ 94(1), వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) ప్రకారం నిధులు కేటాయించాలని విభజన చట్టంలోనే పేర్కొన్న విషయాన్న ప్రతిపక్షాలు విస్మరించడం తగదని,

సమాఖ్య స్ఫూర్తితోనే ఏపీకి కేంద్ర బడ్జెట్ లో నిధులను కేటాయించారని అన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు దాదాపుగా పరిశ్రమలన్నీ తెలంగాణ రాష్ట్రంలోని ఉండిపోయాయి, ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడిపోయింది, ఈ నేపథ్యంలో ఎక్కువ నిధులు కేటాయించాల్సి ఉందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనక బండి ప్రాంతాలు అభివృద్ధి కూడా విభజన హామీలు ఉన్నదేనని అన్నారు. అన్యాయంగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజన చేసినప్పుడు మొదటి అసెంబ్లీ సమావేశాలు నాటికి రూ. 24000కోట్ల ఆర్థిక లోటు ఉంటే అది కాస్తా 2024 నాటికి రూ.9.74 లక్షల కోట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయించిన నిధులు కూడా సమర్థవంతంగా వాడాల్సిన పరిస్థితి ఉందని, సంక్షేమానికి అభివృద్ధికి సమానంగా నిధులు వాడకం జరగలేదని అన్నారు.



గత టిడిపి హయాంలో జలవనరులశాఖలో 47వేల కోట్లు ఖర్చు చేస్తే 2019-24మధ్యలో కేవలం 20వేల కోట్లే ఖర్చు చేశారు. రహదారుల నిర్మాణానికి గత టిడిపి హయాంలో రూ. 8800కోట్లు ఖర్చు చేస్తే జగన్ మయాంలో రూ.1350కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు పెట్టామన్నదే ముఖ్యం...అనవసర ఖర్చులు పెట్టి రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చారు. ఇప్పటికైనా మా రాష్ట్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హార్వర్డ్, కేంబ్రిడ్జిలలో చదవలేదంటూ ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి, వారికి ఒకటే చెప్పాలనుకుంటున్నా కామరాజర్ ఏమీ చదువుకోకపోయినా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఆదర్శ నేతగా ఎదిగారు...చదువుకు, నాయకత్వానికి సంబంధం లేదన్న విషయం ప్రతిపక్షాలు గుర్తుపెట్టుకోవాలి, ఎన్ డి ఏ ప్రభుత్వానికి వచ్చిన ధోకా లేదు, మూడోసారి ప్రధాని అయిన మోదీకి అభినందనలు వరుసగా 6వ సారి బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టడం హర్షణీయం అని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609